



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 07 నవంబర్ 2022 పేజీలు : 04


# రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన మరపురాని యాత్ర.. ప్రజా సంకల్ప యాత్ర



కేక్ కట్ చేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కె.వి.ఉషాశ్రీ చరణ్**



దుప్పట్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం, నవంబర్ 6 ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన మరపురాని యాత్ర ప్రజా సంకల్ప యాత్ర అని రాష్ట్ర స్త్రీ శిశు సక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ అన్నారు. ఆదివారం జననేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడిన పాదయాత్ర ప్రారంభించి 5 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు పాదయాత్ర జగనన్న పరిపాలనను గుర్తు చేసుకుంటూ కంబదూరు మండల కేంద్రంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ చేశారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపినీ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు సీఎం జగన్ మాత్రమే అన్నారు. మరొక సారి జగన్ అన్నారు. సీఎం చేసుకుని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుదామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టల్స్ వైపు కన్నెత్తి చూడని డిడి

**- దాదాపు మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి - ఐదు నెలలు కావస్తున్నా వార్డెన్లతో సమావేశం నిర్వహించని వైనం - ఇదీ అనంతపురం జిల్లా ఎస్సీ వేల్ఫేర్ డీడీ తీరు - పట్టించుకోని ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు**




**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త**

ప్రతి నెల పదిహేను హాస్టల్స్‌ను తనిఖీ చేయాల్సిన బాధ్యత ఆ శాఖ డీడీపై వుంది. కానీ ఆయన జిల్లాకు వచ్చినప్పటీ నుంచి అసలు హాస్టల్స్ వైపే కన్నెతి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ ఎడాదిలో హాస్టల్స్ ప్రారంభం అయి దాదాపు ఐదు నెలలు గడుస్తున్నా నేటికి జిల్లా వ్యాప్తంగా వార్డెన్లతో ఒక్క సారి కూడా సమావేశం నిర్వహించకపోవడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఆ డీడీకి హాస్టల్స్‌లో వసతి పొందుతున్న పేద విద్యార్థులపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఉమ్మడి అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా వై.విశ్వమోహన్‌రెడ్డి దాదాపు 2019లో జాయిన్ అయ్యారు. అప్పుడు డీడీ పరిధిలో 85కి పైగా ఎస్సీ హాస్టల్స్ ఉండేవి. ఆయన తన జాబ్ చార్ట్ ప్రకారంగా ప్రతి నెల పదిహేను హాస్టల్స్‌ను ఖచ్చితంగా తనిఖీలు చేసి ప్రతి నెల డైరెక్టరేట్‌కి టూర్ డైరీని పంపించాలి. కానీ ఆయన ఈ జిల్లాకు వచ్చినప్పటీ నుంచి జాబ్ చార్ట్‌నప్రకారంగా హాస్టల్స్‌ను తనిఖీలు చేయలేదనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. డీడీ, డిఎస్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవోలు ఎవ్వరి స్థాయిలో వారు హాస్టల్స్‌ను తనిఖీలు చేయాల్సిన బాధ్యత వారిపై వుంది. ఏదైనా సంఘటన జరిగినా,ఏ హాస్టల్‌పైన ఫిర్యాదులు వచ్చినా, పత్రికల్లో కథనాలు వచ్చినా కూడా డీడీ తనిఖీలకు వెళ్ళకుండా తన కింద పనిచేసే డిఎస్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవోలకు చెప్పి వివరాలను తెప్పించుకొనేవారు. నెలకు ఒక సారి లేదా రెండు నెలలకు ఒక సారి మాత్రమే జిల్లా కేంద్రంలోని హాస్టల్స్‌ను తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం జరిగింది. ప్రతి విద్యా సంవత్సరం పునఃప్రారంభంలోనే జిల్లా వ్యాప్తంగా అందరి వార్డెన్లతో సమావేశం నిర్వహించి చేయాల్సిన పనులపైన, విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఉన్నతాధికారుల నుంచి వచ్చిన నియమ నిబంధనల గురించి తెలియజేసేవారు. కానీ ఈ విద్యా సంవత్సరంలో హాస్టల్స్ పునఃప్రారంభమై ఐదు నెలలు కావస్తున్నా నేటికి జిల్లా వ్యాప్తంగా అందరి వార్డెన్లతో సమావేశం నిర్వహించకపోవడాన్ని చూస్తే ఆ డీడీకి హాస్టల్స్‌పై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆయన గత ఐదు నెలలుగా కేవలం రెండు హాస్టల్స్‌ను మాత్రమే తనిఖీలు చేశారని, అది కూడా జిల్లా కేంద్రంలోని హాస్టల్స్‌నే తూతూ మంత్రంగా తనిఖీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆ డీడీ జాబ్‌చార్ట్ ప్రకారంగా విధులు నిర్వర్తిస్తున్నారా? లేదా? అన్నది పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఆ శాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌పై కూడా వుంది. కానీ ఉన్నతాధికారులు బిజీగా ఉండటం వలన పట్టించుకోకపోవడంతోనే ఆ డీడీ హాస్టల్స్ తనిఖీలకు వెళ్ళడం లేదని సంక్షేమ శాఖలలోని పలువురు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లా విభజన కావడంతో ఈ జిల్లాలో సగం హాస్టల్స్ మాత్రమే వున్నాయి. ఉన్న నాలుగురు ఏఎస్‌డబ్ల్యూవోలు మాత్రమే వారి వారి పరిధిలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్లతో ప్రతి నెల సమావేశం నిర్వహిస్తున్నారు. కానీ డీడీ మాత్రం గత ఐదు నెలల్లో ఒక్క సారి కూడా జిల్లా వ్యాప్తంగా అందరి వార్డెన్లతో సమావేశం నిర్వహించకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆ డీడీ జాబ్‌చార్ట్ ప్రకారంగా ప్రతి నెల పదిహేను హాస్టల్స్‌ను ఖచ్చితంగా తనిఖీలు చేసి ప్రతి నెల టూరు డైరీని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా అందరి వార్డెన్లతో కూడా సమావేశం నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని పలు విద్యార్థి సంఘాలు, దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**హాస్టల్స్ తనిఖీలకు వెళ్ళలేదన్న మాట వాస్తవమే : ఎస్సీ వేల్ఫేర్ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డి**



తాను జాబ్‌చార్ట్ ప్రకారంగా ప్రతి నెల పదిహేను హాస్టల్స్‌ను తనిఖీ చేయాలి. కానీ గత కొంత కాలంగా తాను హాస్టల్స్ తనిఖీలకు వెళ్ళలేదన్న మాట వాస్తవమే. తనిఖీలకు వెళ్తామంటే తనకు కారు లేదు. కారు అద్దెలు చెల్లించకపోవడంతో కారు ఓనర్ కారు తీసేశాడు. అయినా కూడా ఇక నుంచి ఏదో ఒక విధంగా హాస్టల్స్ తనిఖీలకు వెళ్తాను. జిల్లా వ్యాప్తంగా వార్డెన్ల సమావేశం కూడా నిర్వహిస్తాం. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.

**నాటి పాదయాత్ర ఫలితాలే..**

# నేటి సంక్షేమ పథకాలకు నాంది



ఎమ్మెల్యే అనంతకు కేక్ తినిపిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, నవంబర్ 6 ప్రభాతవార్త**

ప్రతి పక్ష హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సుధీర్ఘ పాదయాత్ర ఫలితాలే నేడు రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నాందిగా నిలుస్తున్నాయని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలను నిర్వహిం చారు. తొలుత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంటరామిరెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ పాలనలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతో అన్ని వర్గాలప్రజలు కష్టాల్లో ఉండే పరిస్థితుల్లో ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్రను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారు. ఈసందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి కష్టాలను స్వయంగా చూసి చలించి నేను విన్నాను.. నేను ఉన్నాను అంటూ వారిలో భరోసాను నింపారన్నారు. ప్రజల కష్టాల పరిష్కారం ప్రతిబిం భంగా నవరత్నాలు పథకాలను అధికారం లోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో తమ క ష్టాలు తీరుతాయని భావించి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థానాలను అందించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. ప్రజా విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి 98 శాతం పైగా హామీలను 3ఏళ్ల పాలన లోనే అమలు చేసి ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో నూ లేని విధంగా కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ, నాయీబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, సీనియర్ నేతలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కాగజ్‌ఘర్ రిజ్వాన్, పెన్నోబిలేసు, రామయ్య, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, లీలావతి, మైనార్టీ విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, మహిళా నేతలు మునీరా, భారతి, శోభా, దేవి, రాధయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విల్ట్ తెగులుతో కుదేలవుతున్న మిరప రైతు..!

ఎండు తెగులు సోకిన మిరప పంట



**-నియోజకవర్గంలో 5వేల ఎకరాలకుపైగా పంటను తొలగించిన రైతులు**
**-రూ.20 కోట్లకుపైగా పెట్టుబడులు నష్టపోయి లబోదిబోమంటున్న దైన్యం**
**-మరో వారం పది రోజుల్లో వేల ఎకరాల్లో పంట తొలగించనున్న రైతులు**
**-ఆదుకోకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యం అంటున్న కౌలు రైతులు**
**-నియోజకవర్గంలో 30వేల ఎకరాలకుపైగా సాగులో మిరప పంట**



పంటను తొలగిస్తున్న హావళిగి రైతు భీమప్ప (ఫైల్‌ఫోటో)



ట్రాక్టర్‌తో పంటను దున్నేస్తున్న రాయంపల్లి రైతు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

విల్ట్ (ఎండు తెగులు) ఉరవకొండ నియోజకవర్గంలో మిరప రైతులను కష్టనష్టాల పాలు చేస్తోంది. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప మండలాల్లో ఈ ఏడాది దాదాపు 30వేల ఎకరాల పైచీలకు మిరప సాగుకాగా ఒక్క విడపనకల్లు మండలంలోనే 18వేల ఎకరాల్లో రైతులు డబ్బీ, బ్యాడిగి తదితర రకాల మిరప పంటను సాగు చేశారు. పంట 80 రోజుల వయస్సులో పిందె దశలో ఉండగా గత అక్టోబర్ నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పంట ఉన్నఫలంగా వేర్లు కుళ్లిపోయి, పూత రాలిపోయి వాడిపోతుండటంతో కంటికి రెప్పలా కాపుడుకున్న పంటను రైతులు లబోదిబోమంటూ తొలగించుకొంటున్నారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో ఇప్పటికే దాదాపు 5వేల ఎకరాలకుపైగా మిరప పంటను తొలగించారు. దీంతో రైతులు దాదాపు 20 కోట్ల రూపాయల పెట్టుబడులతోపాటు దాదాపు 80 కోట్ల రూపాయల మేర దిగుబడులను కోల్పోయినట్లు తెలుస్తోంది. మరో వారం పది రోజుల్లో వేల ఎకరాల్లో పంటను రైతులు తొలగించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ మండలంలోని రాయంపల్లి, నెరమెట్ల, విడపనకల్లు మండలంలోని జి.మల్లాపురం, పాల్తూరు, ఉండబండ, ఆర్.కొట్టాల, హావళిగి, కరకముక్కల, వేల్పుమడుగు, గడేకల్లు తదితర గ్రామాల రైతులు ప్రతి ఎడాది మిరప, వరి, మొక్కజొన్న తదితర పంటలను గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ (జీబీసీ), హచ్‌ఎల్‌సీ, బోర్లు, బావుల క్రింద సాగు చేసుకోవడం పరిపాటి. ఈ ఏడాది కూడా దాదాపు 18వేల ఎకరాల్లో రైతులు డబ్బీ, బ్యాడిగి తదితర రకాల మిర్చి పంటను ఎకరాలకు 40 నుండి 60వేల రూపాయలు పెట్టుబడి పెట్టి (కౌలు రైతులకు 40వేలు అధికం) సాగు చేశారు. ప్రస్తుతం 80 రోజుల వయస్సుగల పంటకు అంతుచిక్కని ఎండు తెగుళు సోకడంతో రైతులు పురుగుల మందుల దుకాణంవారు ఇచ్చిన సలహాలతో వివిధ రకాల మందులను వేలాది రూపాయలు ధారపోసి పంటపై పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఎన్ని మందులు పిచికారి చేసినా తెగుళు తగ్గకపోగా చెట్టు వేరుభాగం మొత్తం కుళ్లిపోయి ఎదుగుదల ఆగిపోయింది. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ట్రాక్టర్లుపెట్టి పంటను దున్నేసి తొలగించుకొంటున్నారు. పలువురు రైతులు విలేఖరులతో మాట్లాడుతూ రెండేళ్ల క్రితం కూడా పంటకు విల్ట్ తెగులు సొకి తీవ్రంగా నష్టపోయామని అయితే వ్యవసాయ శాస్త్రవేత్తలు చేసిన సూచనలు పాటించినా ఫలితం లేకపోయిందని అంటున్నారు. విల్ట్ తెగుళు నివారణకు ఇప్పటి వరకు ఎలాంటి కచ్చితమైన మందులు లేకపోవడంతోనే పంటను తొలగించుకోవాల్సి వస్తోందన్నారు. పెట్టుబడులతో పాటు దిగుబడులు నష్టపోయిన తమను రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని విలపిస్తున్నారు. గత 2020 అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు కూడా వేల ఎకరాల్లో విల్ట్ తెగుళు సోకి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే.

**ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో**

# కన్నుల పండువగా తెప్పోత్సవం





ప్రత్యేకంగా అలంకరణ చేసిన తెప్పలో స్వామివారు, ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దపంతులు

**శింగనమల, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శింగనమల చెరువులో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. కార్తిక మాసం వచ్చిందంటే శింగనమలలోని గోల్కొండ వెంకటరమణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ద్వాదశి రోజున ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా లసహాదారు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలోశింగనమల రంగనాయకుల చెరువులో ఘనంగా నిర్వహించిన తెప్పోత్సవంలో ఆ ప్రాంతమంతా కలకల లాడింది. విద్యుత్ దీప కాంతుల మధ్య తేలియాడుతూ.. సాగే తెప్పోత్సవం చూపరులకు కన్నుల పండువగా సాగింది. ఈ తెప్పోత్సవాన్ని చూసేందుకు శింనమల చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోప తండాలుగు తరలి వచ్చారు. అందమైన పూలతో నిర్వహించిన తెప్పపై సీతా ఆత్మరామస్వామి భూ దేవి, శ్రీదేవి సమేత గోల్కొండ స్వామి, ఆంజినేయస్వామి, వాసవి మాతలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి విగ్రహాలను రామాలయం దేవాలయం నుంచి చెరువు వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. సాయంత్రం 5 గంటలకు తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం 7 గంటలకు చెరువు నుంచి బయటికి వచ్చిన స్వామివారిని గ్రామంలో పుర వీధుల గుండా ఊరేగించారు. ప్రతియేటా జరిగే తెప్పోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దంపతులు జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డిలు, తెప్ప చెరువు మధ్యలోకి వె ళ్లిన సందర్భంగా పూలు, పసుపు, కుంకుమ వేసి హారతులు ఇచ్చి గంగపూజ నిర్వహించారు. చెరువు నిత్యం నీటితోకలకలలాడాలని, పంటలు భాగా పండాలని, రైతులు, మత్స్యకారులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో చెన్నకేశవులు ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోనుగుంట్ల ధర్మవరం వస్తే పలు కుటుంబాలకు ఆర్థిక భరోసా

**- 8 కుటుంబాలకు ఆర్థిక సాయం**

**ధర్మవరం టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త**



చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం



బాదిత కుటుంబానికి నగదు అందజేస్తున్న గోనుగుంట్ల

ధర్మవరం మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరంకు వస్తున్నారంటే పలు నిర్భాగ్య కుటుంబాలకు ఎంతోకొంత ఆర్థిక బరోసా లభించినట్లే.. ధర్మవరం వచ్చిన ప్రతిసారీ పలువిధాలుగా విధివశాత్తు నష్టపోయిన పలు కుటుంబాలను స్వయంగా కలుసుకుని పరామర్శించి ఆర్థిక సాయం చేయడం ఆయనకు పరిపాటి. ఆచరణలో భాగంగా ఆదివారం ధర్మవరం వచ్చిన గోనుగుంట్ల 8 కుటుంబాలను పరామర్శించి రూ.10వేల ప్రకారం ఆర్థిక సాయం చేశారు. యాధవవీధికి చెందిన ఖాజీపీరా అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబ పరిస్థితులను అడిగితెలుసుకుని రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. రాజేంద్రనగర్‌కు చెందిన మీడియా ప్రతినిధి నాగేంద్ర తండ్రి శ్రీనివాసులుకు తొలగించిన విషయం గ్రహించిన గోనుగుంట్ల అతనిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. శివానగర్‌కు చెందిన దాసరి లోకేష్ గత కొద్దిరోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల ఆ కుటుంబం వద్దకు వెళ్ళి లోకేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అప్పుల విషయాన్ని తెలుసుకున్న ఆయన రూ.10 వేల నగదు అందజేశారు. కొత్తపేటకు చెందిన దాసరిపుల్లన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ పోషణకు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. శంకరాపురంలోని మల్లికార్జున అనారోగ్యంతో మరణించారు. వారి ఇంటికి వెళ్లిన గోనుగుంట్ల వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల నగదు అందజేశారు. సంజయ్‌నగర్‌కు చెందిన అక్కులప్ప మృతిచెందగా అక్కడికి వెళ్ళిన ఆయన మృతుని భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులు అర్పించి అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. సంజైనగర్‌కు చెందిన పార్టీ కార్యకర్త జల్లా కార్తీక్ తండ్రి నాగరాజు అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్ళి నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రూ.10వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక బరోసా పొందినవారు గోనుగుంట్ల ధాతృత్వాన్ని కొనియాడారు. ఎదుటివారి ఇబ్బందులను అర్థంచేసుకుని సాయంచేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ అభినందనీయుడని వారు ప్రశంసించారు.

చుక్కల భూమి వ్యవహారంలో ఇద్దరు ముద్దాయిల అరెస్టు 4

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**అమరాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నిడ్రగట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుని ఇంటిలో ఆదివారం నిర్వహించిన వివాహా వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నందు మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, సర్పంచ్ లోకేష్, ధనుంజయ్య, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, రాధాకృష్ణ, ఎంపిటిసి శ్వేత నగేష్, మాజీ ఎంపిటిసి గణేష్, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైభవంగా శరణ హంపన్న తాతయ్య ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



హంపన్న తాతయ్య గద్దిగకు పూజల దృశ్యం

**అమరాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలో హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ శరణ హంపన్న తాతయ్య దేవాలయ పున: నిర్మాణ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం హంపన్న తాతయ్య సమితి అధ్యక్షులు ఉమామహేశ్వర్, కార్యదర్శి గురులింగప్ప, ఉపాధ్యక్షులు హంపన్న గౌరవ అధ్యక్షులు గురుపాదప్ప, ఉపాధ్యక్షులు యతీష్, వీరభద్రప్ప, ఈరన్న, బసవరాజు తదితరుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం గంగాపూజ, కలశ స్థాపన, లక్ష్మీగణపతి పూజ, శివలింగానికి రుద్రాభిషేకం వంటి పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. హేంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయం నుంచి హంపన్న తాతయ్య ఉత్సవ మూర్తిని వీరగాసి నృత్య ప్రదర్శనల నడుమ మేళ తాళాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఇందులో శ్రీరాంపుర బెంగళూరు పరమశివయ్య సోదరులు హుబ్లి తాలూకా ఇరుగ సముద్ర, శిర తాలూకా బందుకట్టే భక్తాదులతోపాటు హేమావతి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి తాతయ్య సన్నిదాన పూజల్లో పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించారు.

## శుభ కార్యంలో పాల్గొన్న వైకాపా నాయకులు



శుభకార్యంలో పాల్గొన్న వైకాపా నాయకులు

**అమరాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అమరాపురం 12 వార్డు మెంబర్ సుధాకర్ ఇంటిలో జరిగిన సోదరుని మనవరాలు నామకరణం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, సీనియర్ నాయకుడు అశ్వర్థనారాయణ, వైస్ సర్పంచ్ సిద్దేశ్వర, ఎంపిటిసిలు హనుమంతరాయ, ధనుంజయ్య తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఇందులో స్థానిక వైకాపా నాయకులు ఏంజారప్ప, వార్డు మెంబర్ రమేష్ లు పాల్గొన్నారు. విచ్చేసిన వైకాపా ముఖ్య నాయకులకు వార్డు మెంబర్ సుధాకర్ పూలమాలలు వేసి శాలువతో సత్కరించి సన్మానం చేశారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

- జిల్లా యాదవ సంఘం 30 వేలు ఆర్థిక సాయం

**రొద్దం, నవంబర్ 6 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా, రొద్దం మండల పరిధిలోని పెద్ద గువ్వలపల్లి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ గుండే యాదవ్(40) గుండే పోటుతో ఆదివారం మృతి చెందారు. మృతుడు వెంకటేష్‌కు ఎనిమిది సంవత్సరాలు కూతురు. భార్య ఉంది. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతుడు గొల్ల వెంకటేష్ కుమార్తె చదువు నిమిత్తం యాదవ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో రూ. 30 వేలు ఆర్థిక సాయం అందించి సేవా గుణం మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ యువజన సంఘం రాంమోహన్‌యాదవ్, బిసి సంఘం అధ్యక్షులు జిల్లా యాదవ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఎస్ఎం రాజుగోపాల్‌యాదవ్, కుమ్మర రాఘవేంద్ర, శశియాదవ్, సాయి యాదవ్, కురవ మురళీ సత్యసాయి జిల్లా యూత్ శ్రీనాథ్‌యాదవ్, దేవేంద్రయాదవ్, వినయ్ యాదవ్ రొద్దం మండలం మంజు యాదవ్, సురేష్‌యాదవ్, రాంమోహన్ యాదవ్, అశోక్‌యాదవ్, కృష్ణప్రసాద్, వార్త ప్రెస్ రిపోర్టర్ నారాయణయాదవ్ అదే విధంగా గ్రామ పెద్దల కలిసి ఆర్థిక సాయం అందజేశారు.

## కోతకు గురైన రోడ్డుకు మరమత్తు పనులు



రోడ్డుకు మరమత్తులు చేయిస్తున్న వైసీపీ నాయకులు

**రొద్దం, నవంబర్ 6 ప్రభాతవార్త**

రొద్దం మండలం పెద్ద మంతూరు పెన్నానదిపై వరద నీరు ప్రవహా వేగానికి బ్రిడ్జి పై రోడ్డు కోతకు గురై గుంతల మయంగా మారింది. గుంతల మయమైన బ్రిడ్జిపైన ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని రాకపోకల సౌకర్యం కల్పించాలని ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిపి, వైసీపీ నాయకులు ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కు తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే శంకర్‌నారాయణ స్పందించి ఆర్‌అండ్‌బి అధికారులను రోడ్డు మరమత్తు పనులు చేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం అధికారులు రోడ్డు మరమ్మతులను చేపట్టారు. రొద్దం మండలం ఎంపిపి చంద్రశేఖర్, ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య నరసింహులు షఫీ లు రోడ్డు మరమ్మత్తు పనులను దగ్గర ఉండి పరిశీలించి నాణ్యతగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## వ్యవసాయ రంగాన్ని పండుగా చేద్దాం

- మనభూమి-మన భవిష్యత్తు పుస్తకావిష్కరణలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ హరి



పుస్తకావిష్కరణలో రైతు సంఘం నాయకులు, రైతులు

**సోమందేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని నాగే చెరువు సచివాలయం వద్ద ఆదివారం రోజు సాహితి స్రవంతి ఆధ్వర్యంలో మన భూమి-మనభవిష్యత్తు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా రైతు సంఘం కన్వీనర్ హరి, రైతాంగ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అద్దం పట్టినట్లు పుస్తకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. నేటి రైతాంగ జీవన స్థితిగతులు, రైతుల దుర్భర పరిస్థితులు, రైతుల పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను వివరించారు. అనంతరం కన్వీనర్ హరి మాట్లాడుతూ.. భూమికి, రైతుకు వ్యవసాయానికి వేల సంవత్సరాలుగా విడదీయ రాని బంధం ఉందన్నారు. రైతులు కార్పోరేట్ పన్నాగాలను ఎదుర్కో లేని పరిస్థితుల్లో భూమికి దూరం అవుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకుని దేశాన్ని రక్షించుటకు వ్యవసాయ రంగాన్ని పండుగ చేయాలన్న ఉద్దేశ్యంతో చెప్పిన చిన్న ప్రయత్నమే ఈ పుస్తక రచన అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం సహయ కార్యదర్శిలు పి.సత్యనారాయణ, కె.నందగోపాల్‌రెడ్డి, యుఇఎఫ్ నాయకులు నారాయణ స్వామి, చేనేత రంగం నాయకులు రాజగోల్, బాలస్వామి, రైతులు నారా యణప్ప, నరసయ్య, తిమ్మయ్య, కొల్లప్ప, శివప్ప, భీరప్ప, రిటైర్డ్ విఆర్ఓ అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభేశ్వరుడి ధ్వజస్తంభం ప్రతిష్ఠ

-చరిత్ర గల ఆలయానికి నూతనంగా నిర్మాణ పనులు



ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త**

శతాబ్దాల చరిత్ర గల చిలమత్తూరుకు సమీపంలో గల స్వయంభేశ్వరుడి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం వేదమంత్రాల నడుమ శక్తిశ్రద్ధలతో ఆదివారం జరిగింది. తమిళనాడుకు చెందిన శిల్పులు అద్భుత ప్రతిభ కనబరిచి చెక్కిన ధ్వజ స్తంభానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు హోమాలు నిర్వహించారు. హాజరైన భక్తులు, ఆలయ కమిటీసభ్యులు ధ్వజస్తంభానికి చందనం పూసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం పునర్‌నిర్మాణం దాదాపు 50 శాతం పూర్తయ్యాయి. ఊరి మీద మమకారంతో స్వయంభేశ్వరుడి ఆశీస్సులతో బాసిల్లిన కొంతమంది భక్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు, సేవాకర్తలు ఇలా చాలా మంది వారికి తోచిన విధంగా వస్తు, ధన రూపంలో విరాళాలు అందించారు. మిగిలిన నిర్మాణ పనులు మరింత చురుగ్గా సాగేందుకు మండల ప్రజలతో పాటు ఆసక్తిగల ప్రజలు విరాళాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం

**అగళి, నవంబర్ 6 ప్రభాతవార్త**



ఆర్థిక సహాయం చేస్తున్న జడ్పిటిసి

మండల పరిధిలోని అనుమనపల్లి గ్రామానికి చెందిన బసవరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం జడ్పిటిసి ఉమేషకు తెలియడంతో స్పందించి అతనికి ఆర్థిక సాయం చేశారు. ఆపదల్లో ఉన్న వారికి చేదోడుగా ఉండటం జడ్పిసికి అలవాటు, ఇదే ఒరవడిని భవిష్యత్తులో సైతం కొనసాగించాలి.

## ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



రవిశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్టీసి సిబ్బంది

**మడకశిర నవంబర్ 06 ప్రభాతవార్త**

ఏపిఎస్ ఆర్టీసి యూనియన్ గౌరవ అధ్యక్షులు వైఎన్.రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ నందు సాయి నేత్రాలయ డాక్టర్ జింకా కృష్ణమోహన్ మరియు డాక్టర్ ప్రజిత వారి బృందంచే ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ తో పాటు డిపో అధ్యక్షులు రఫీక్ కార్యదర్శులు రంగనాథ్, రీజినల్ కమిటీ సెక్రెటరీ నరసింహులు, సిద్ధగంగప్ప, హరిప్రసాద్, శివకుమార్, రవి,నాయక్, కేటి.స్వామి,నూరుల్లా,గోపాల్, మహిపాల్ లతో పాటు విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైనా వారిక హిందూపురంలోని సాయి నేత్రాలయకు పంపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆర్టీసి సిబ్బంది రవిశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా మాజీ ఎంపిపి ఆదినారాయణ జన్మదిన వేడుకలు



ఆదినారాయణను కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

**మడకశిర నవంబర్ 06 ప్రభాతవార్త**

మడకశిర పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు, కె.ఈరన్న ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి ఆదినారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు పూలమాలలు, శాలువాలతో మాజీ ఎంపిపి సన్మానించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ వి.ఎం.పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషన్, మాజీ ఎంపిపి అశ్వతమప్ప క్రిష్టప్ప, టిడి పల్లి మంజునాథ్ గౌడ్, అచ్చంపల్లి రమేష్, మూర్తి నాయక్, పత్తికుంట నరేష్, మురళి, నరేష్‌గౌడ్, మల్లేశ్, ఎల్ఐసి రామచంద్ర, శివప్ప, శ్రీనివాసులు, శివ, సన్నప్ప, గోవిందప్ప, లక్ష్మీనరసప్ప, ఈశ్వర్‌సాగర్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాడో సిఎంగా వ్యవహరిస్తున్న సజ్జల



చిలకం మధుసూధనరెడ్డి

**ధర్మవరం టౌన్,నవంబర్ 6 ప్రభాతవార్త**

షాడో సిఎంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇవ్వాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన రెడ్డి సూచించారు. రాష్ట్ర వినాశనానికి ఎంఎల్ఎలను, మంత్రులను పురిగొల్పుతున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి దగ్గర మార్కులు పొందేందుకే ప్రతిపక్షం వారిని దుర్భాషలాడే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై నోరుపారేసుకోవడంతో పాటు పోలీసులద్వారా వారిని అడ్డుకోవడం చేస్తున్నారని ఆయన విమర్శించారు. శనివారం ఇప్పటం గ్రామంలో జరిగిన ఘాతుకాన్ని ఆయన ప్రశ్నించారు. బాదితులను పరామర్శించేందుకు గ్రామానికి వెళ్ళిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఇష్టానుసారం మాట్లాడడం సబబు కాదన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనను సినిమా షూటింగ్ అంటూ ఎద్దేవా చేయడం వారి దుర్నీతిని సూచిస్తుందన్నారు. సభ్యత, సంస్కారంలేని వైసిపి ఎంఎల్ఎలు, మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన సూచించారు. భవనాలను కూల్చివేయడంతో ప్రారంభమైన జగన్ ప్రభుత్వం ఇంకనూ కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షనాయకుల విమర్శలలోని మంచిని స్వీకరించాలని ఆయన హితవుపలికారు. జనేన పార్టీ ఆవిర్భావసభకు భూములను ఇవ్వడమే ఇప్పటం ప్రజలు చేసిన తప్పా అంటూ ఆయన ప్రశ్నించారు. బస్సు సౌకర్యం కూడాలేని ఇప్పటం గ్రామానికి 120 అడుగుల రోడ్డు అవసరమా అంటూ ఆయన ప్రశ్నించారు. గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలను సైతం కూల్చి ఒకపక్కపడేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నోళ్ళను అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు తగిన బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. వైసిపి చర్యలను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ఆ పార్టీపై ప్రతీకారం తీర్చుకునేందుకు జనం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.

## వైసీపీ నాయకుడిని తక్షణమే అరెస్టు చేయాలి

- తెలుగు దేశం పార్టీ నాయకుల డిమాండ్



ఎస్ఐకి వినతిపత్రం ఇస్తున్న తేదేపా నాయకులు

**ధర్మవరం క్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులు ప్రజలపైన, తమ మాట వినని ప్రభుత్వ ఉద్యోగులపైన దాడులు, దైర్జన్యాలు చేయడం పరిపాటిగా మారిందని తెలుగు దేశం పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ రోజు మున్సిపల్ ఉద్యోగి క్రిష్ణ తనపై అధికారి చెప్పిన బాధ్యతలను పాటించడంలో భాగంగా 4వ వార్డు శాంతినగర్‌లో ఒక భవనయజమానికి నోటీసును ఇవ్వడానికి వెళ్లగా అవార్డు కౌన్సిలర్ జెసిబి రక్షణ ఆ ఉద్యోగిపై నానా దుర్భాశలాడడంతోపాటు, నోటీసులను చించివేసి, ఉద్యోగిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్యఅని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు 2టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి వినతిపత్రం అందజేసి తక్షణమే దాడికి పాల్పడ్డ కౌన్సిలర్‌ను అరెస్టు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు పురుషోత్తం గౌడ్, భీమినేని ప్రసాద్‌నాయుడు, పరిసే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వైసీపీ శ్రేణులు సంబరాలు



వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం

**రొద్దం, నవంబర్ 6 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర నిర్వహించి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం రొద్దం వైఎస్ఆర్‌సీపీ మండల నాయకులు ఎంపిపి చంద్రశేఖర్, సర్పంచ్ రూప, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య,జెడ్పి మారుతిరెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, డీలర్లు సినిమానారాయణ, అమీర్, కోఆప్షన్ మెంబర్ షఫీవుల్లా, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రొద్దం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ సియం జగన్‌కు సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయత్వంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సియం జగనదేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఎన్నికల సమయంలో పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నవరత్నాల్లో పొందుబర్చిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేసి అభివృద్ధికి బాటలు వేసారని.. ముఖ్యమంత్రి దేశ చరిత్రలో ప్రజల హృదయాల్లో నిలుస్తున్నారన్నారు.

## వైసీపీ కార్యకర్త గుండె పోటుతో మృతి



మృతి చెందిన బోయ రాజప్ప

**రొద్దం, నవంబర్ 6 ప్రభాతవార్త**

రొద్దం మండల పరిధిలోని నల్లూరు సర్పంచ్ బోయ కిష్టప్ప అన్న బోయ రాజప్ప (65) ఆదివారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రొద్దం వైసీపీ నాయకులు, ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణ రెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య, కోఆప్షన్ మెంబర్ షఫీ, నల్లూరుకు వెళ్లి బోయ కిష్టప్ప మృతదేహానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ సాయిరాం, కల్లుకుంట కిష్టప్ప, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కిష్టప్ప పాల్గొన్నారు.

## బండి నరసింహులుకు టిడిపి నాయకుల నివాళులు

**గోరంట్ల, నవంబర్ 6 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ఏపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బండి నరసింహులు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ ఇన్‌చార్జ్ బికె పార్థసారధి తరుపున ఆయన అల్లుడు శశిభూషణ్ అక్కడికి చేరుకుని పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి అజంతుల్లా, జిల్లా కార్యదర్శి వేణురాయల్, నరేంద్రరాయల్, రవినాయక్, టిఎన్‌టియుసి శీన, హనుమన్న, ఉమర్‌ఖాన్, భరత్‌కుమార్, బాలకృష్ణ, నవీన్, కార్తీక్, శివ, చంద్రమౌళి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం చేపట్టినప్పటి నుండి ఒక్క డిఎ కూడా ఇవ్వని ప్రభుత్వం

**కొత్తచెరువు, నవంబర్ 06, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు

కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల యందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1.07.2019 నుండి 01.07.2021 వరకు చెల్లించాల్సిన 5 డిఎ బకాయిలను, 01.01.2022 నుండి 01.07.2022 వరకు చెల్లించాల్సిన రెండు డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలు ఇవ్వాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, అర్బన్ విద్యాధికారి పోస్టులను మంజూరు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పైన తెలిపిన అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని, లేని యెడల ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరవధిక ఆందోళన కార్యక్రమం చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి.కె.ముత్యాలప్ప, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఎస్.రవీంద్రారెడ్డి, వెంకటనారాయణరెడ్డి,ఆది,బయన్న,రాష్ట్ర కౌన్సిలర్లు జువాలజీనాగరాజు, రమణారెడ్డి,రఘునాథ్‌రావు, సాయిశివ, ఎల్.చంద్ర, నాగభూషణ పాల్గొన్నారు.

## బాలుడి ఆచూకి లభ్యం

**కొత్తచెరువు, నవంబర్ 06, ప్రభాతవార్త**



బాలుడిని తల్లికి అప్పగిస్తున్న పోలీసులు

కొత్తచెరువు మండల పరిధిలోని మరకుంటపల్లి గ్రామానికి చెందిన రాము, శాంతమ్మల కుమారుడు తేజ (5)ల బాలుడు, గోరంట్లలో ఒక పాఠశాలలో విద్యనభ్యశిస్తూ వసతి గృహంలో ఉండేవాడు. అయితే పాఠశాల నుండి తన వస్తు సామాగ్రితో బస్సు ఎక్కి వచ్చేసిన బాలుడు ఆదివారం నెహ్రూ సర్కిల్ నందు సంచరిస్తుండగా ఆ పిల్లవాడిని పోలీసులు గుర్తించి పేరు, వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే బాలుడి నుండి సరైన సమాధానం రాకపోవడంతో స్థానికులతో విచారించి ఆ బాలుడు మరకుంటపల్లికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మ కుమారుడిగా గుర్తించి ఆ బాలుడికి వారికి అప్పగించినట్లు ఎస్ఐ లింగన్న తెలియజేశారు.

## వాల్మీకి శంకర్‌కు సన్మానం

**కొత్తచెరువు, నవంబర్ 06, ప్రభాతవార్త**



వాల్మీకి శంకర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజా సంకల్ప యాత్ర నవంబర్ 06వ తేదికి 05 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయం నందు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి వెంట అలనాడు పాదయాత్ర చేసినటువంటి కొంత మంది కార్యకర్తలను ప్రత్యేకంగా సన్మానించారు. అందులో భాగంగా కొత్తచెరువుకు చెందిన వాల్మీకి శంకర్‌ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, ప్రతినిధి ముత్తా ప్రతాప్ రెడ్డి గుంటూరు మేయర్‌లు పాదయాత్ర చేసిన వారికి దుశ్శాలువలతో సత్కరించినట్లు వాల్మీకి శంకర్ తెలియజేశారు.

## నేటికి ప్రజాసంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు

-సంబరాలు జరుపుకున్న వైసిపి నాయకులు



సంబరాలు జరుపుకుంటున్న వైసిపి నాయకులు

**గోరంట్ల, నవంబర్ 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేజర్‌పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఉపసర్పంచు రాజారెడ్డిల ఆధ్వర్యంలో గుమ్మయ్యగారిపల్లి సర్కిల్‌లో వున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి జోహార్ వైఎస్ఆర్, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడినటువంటి పాదయాత్ర ప్రజాసంకల్పపాదయాత్ర ప్రారంభించి నేటికి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిఅడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, సర్పంచులు ప్రభాకర్‌రావు, వాసునాయక్, గంగాధర్, మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర్, నరసింహారెడ్డి (సమర), వార్డు మెంబర్లు చిట్టా శాంతాతులసికుమార్, ఇదయతుల్లా, అతావుల్లా, కొమ్మూరు మల్లికార్జునరెడ్డి, చిన్నపరెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుబాటులోకి నూతన పుస్తకాలు

**కొత్తచెరువు, నవంబర్ 06, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని గ్రంథాలయానికి 2022-23 సంవత్సరానికి గాను శ్రీసత్యసాయి 1జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ఎల్.ఎం.ఉమామోహన్ రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కొత్తచెరువు గ్రంథాలయ అధికారి జయరాం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువతి యువకులు ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

**గోరంట్ల, నవంబర్ 6 ప్రభాతవార్త**

వడిగేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. కటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు బళ్లారికి చెందిన బసప్ప కుమారుడు రవి తన ద్విచక్రవాహనంలో ఆదివారం బెంగుళూరుకు వెళుతుండగా బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిలోని వడిగేపల్లి వద్దకు రాగానే పిల్లి అడ్డు రావడంతో తప్పించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనగా కాలు విరిగి తలకు తీవ్ర గాయాలు కావడంతో పెనుకొండలో ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం జిజిహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



గాయపడిన రవి

04ATP06_04ATP06.qxd 06-11-2022 PM 10:30 Page 1



# ప్రజా సంకల్ప పాదయాత్ర రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంది

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంబించి నేటికి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగ ఆదివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ విగ్రహానికి సొసైటి ఆవరణంలో ఉన్న దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర్బంగ వారుమాట్లడుతు పాద యాత్రలో వేసిన ప్రతి అడుగు కూడ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంద న్నారు. ప్రజా సంకల్పయాత్రలో అన్నివర్గాల, కులాలు ప్రజల కష్టాలు తెలుసుకుం టూ ఆలోచించి నవరత్నాలు ద్వారా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. నవరత్నాల్లో లేని పథకాలుకూడ ప్రవేశపెట్టారు. పౌష్ఠిక ఆహారం మెనులో మార్పులు, నాడు-నేడు ద్వార పాఠశాలలు అభివృద్ధి చేపట్టారు. ప్రతి పేదవాడికి విద్యావైద్యం అందించాలనే ఆలోచ నతో ముందుకు వెళ్ళ తున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటూ రాష్ట్ర అభి వృద్ధి పథంలో నడిపి స్తున్నా ముఖ్య మంత్రి వైయస్‌జగన్ మోహ న్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజాసంకల్ప యాత్ర మన రాష్ట్ర అభివృద్ధికి పాటు పడు తుందని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపిపి సునీత, జడ్పిటిసి నీలం భాస్కర్, సర్పం చు పార్వతి, వైస్ సర్పంచు వరలక్ష్మి, రాజశేఖర్‌రెడ్డి, ముత్యాలుశీనా, పూలనారాయణ స్వామి, పెద్దకొండయ్య, ఎంపిటిసి వెంకటలక్ష్మి, మనేరుకొండమ్మ, డీలరు సత్తి, బుల్లే రాజ, అనంతసాగర్ కాలని సూరి, డీలర్ కుళ్ళాయప్ప, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కాటమయ్య, చంద్రమో హన్, తోపాటు పలు వరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

# మరపు రాని మహా సంకల్పం ప్రజా సంలక్పయాత్ర - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 6 (ప్రభాతవార్త)

వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పక్ష హోదాలో నిర్వహించిన ప్రా సంకల్ప యాత్రకు ఆదివారంతో సరిగ్గా ఐదేళ్లు పూర్తి య్యాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడి తెలిపారు. మండల కేంద్రం లోని ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయ కులు ర్యాలీ నిర్వహించి వైఎస్‌ఆర్ సర్కిల్ వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. దేశ రాజకీయ చరిత్ర లోనే ఈ యాత్ర ఓ సంచలనం సృష్టించి చరిత్రకెక్కిందన్నారు. మళ్లీ రాజన్న రాజ్యాన్ని తేవాలన్న సంకల్పంతో వైఎస్‌ఆర్ జిల్లా ఇడుపులపాయ లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద 2017 నవంబర్ 6న తొలి అడుగు వేశారన్నారు. పాదయాత్రలో వైఎస్ జగన్ అనే నేను అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలు భరోసాలే వైఎస్ జగన్ అనే నేను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్నాని చెప్పే వరకు నడిపించాయి. అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, మహిళా సాధికారత, విద్యా దీవెన, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం నాడు- నేడు కార్యక్రమాల ద్వారా ఇంకా నడిస్తూనే ఉన్నాయ న్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ మై నార్టీలకు ఐదు ఉప ముఖ్య మంత్రి పదవులు ఇచ్చి చరిత్రను తిరగరా శారన్నారు. అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే ఏకంగా 19 చట్టాలు చేశారన్నారు. సంక్షే మం, అభవృద్ధి రెండు కళ్లుగా మేని ఫెస్టోను భగవద్గీత. బైబిల్. ఖురాన్‌గా భావిస్తానని తొలిరోజే ప్రకటించిన సియం జగన్ అందులో పేర్కొన్న నవ రత్నాల పొందుపర్చిన సంక్షేమ పథకాలు అ మలు చేశారన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు చేశారని. మహిళా భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దిశా బిల్లు రూపొందించి కేంద్రానికి పంపారన్నారు. రాష్ట్రం నలుములలా అభివృద్ధి జరగాలనే దృడ సంకల్పంతో మూడు రాజధానుల నిర్ణయం తీసుకు న్నారన్నారు. సచివాలయ వ్యవస్థ అమలు చేసి గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యన్ని అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే వైసీపీ నాయకులు

# చుక్కల భూమి వ్యవహారంలో ఇద్దరు ముద్దాయిల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప
## - కేసును తదుపరి విచారణకు ఏసీబీకు అప్పగిస్తున్నట్లు వెల్లడి

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

జిల్లాలోనే సంఛలనం రేపిన ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కమ్మూరు గ్రామం పరిధిలోని చుక్కల భూమి స్వభావాన్ని పట్టాగా మార్చిన వ్యవహారంలో ఏ1 నిందితుడిగావున్న జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్ గాజుల మనోజ్‌కుమార్, ఏ3 కె.శ్రీనివాసులును అరెస్టు చేసినట్లు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప తెలిపారు. కూడేరు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఉరవకొండ రూరల్ సర్కిల్ సీఐ బి.శేఖర్, కూడేరు ఎస్ఐ ఎస్.సత్యనారాయణలతో కలిసి అరెస్టు వివరాలను వెల్లడించారు.

**వివరాల్లోకి వెళితే :** కమ్మూరు పొలం సర్వే నంబర్ 513-1, 513-2, 513-3లోఉన్న 12 ఎకరాల పొలంను అనంతపరం జిల్లా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ గాజుల మనోజ్‌కుమార్, ఏ2 డి.వెంకటనాయుడు, ఏ3 కె.శ్రీనివాసులు, ఏ4 ఎస్.శ్రీనివాసులు (తహశీల్దార్), టి.గురుప్రసాద్ (డిప్యూటీ తహశీల్దార్), మరికొందరు కలిసి పథకం ప్రకారం ఉద్దేశపూర్వకంగా ఆయా సర్వేనంబర్ల పొలమును అడంగల్‌లో చుక్కల భూమిగా ఉన్న భూమి యొక్క స్వభావాన్ని పట్టాగా మార్చారన్నారు. తరువాత సదరు భూమిని నిషేధిత జాబితా 22(ఎ)(1)(ఎ) నుండి తొలగించి అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేసి, రికార్డులు పరిశీలించకుండానే మ్యుటేషన్ అండ్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాసు పుస్తకాలను మంజూరు చేసి అండంగల్‌లో ఉన్న డి-పట్టాను పట్టాగా మార్చడానికి ఒక జిల్లా అధికారి ఇచ్చినట్లు ఒక నకిలీ ఎన్‌ఓసీని సృష్టించారన్నారు. అందులో ఈ-సూపరి ంటెండెంట్ సంతకాన్ని, వర్కర్ యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి దాన్ని అనంతపురం కలెక్టర్ ఇచ్చినట్లుగా తయారు చేశారన్నారు. ఈ విషయమై ఈనెల 4వ తేదీన ఆత్మకూరు తహశీల్దార్ (ప్రసుత్తం కూడేరు ఇంచార్జ్ తహశీల్దార్) పి.నాగభూషణం కూడేరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశార న్నారు. దీంతో సెక్షన్లు 167, 420, 467, 468, 471, 477 (ఎ), 120 (బి), రెడ్‌విత్ 34 ఐపీసీ కింద కేసు నిందితులపై నమోదు చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు తన నేతృత్వంలో ఉరవకొండ రూరల్ సీఐ బి.శేఖర్, కూడేరు ఎస్ఐ ఎస్.సత్యనారాయణ బృందం కుణ్ణ ంగా కేసు దర్యాప్తు చేయడం జరిగిందని డీఎస్పీ చెప్పారు. ఆదివారం ఉద యం కచ్చితమైన సమాచారంతో కూడేరు మండలం ఆత్మకూరువద్ద అనం తపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి బస్‌స్టాప్‌కు ఎదురుగా రో డ్డు పక్కన చెట్టు కింద కేసులోని ఏ1గా వున్న గాజుల మనోజ్‌కుమార్, ఏ3 కె.శ్రీనివా సులు ఉండగా అరెస్టు చేయడం జరిగిందని వివ రించారు. కేసు విచారణలో భాగంగా పిర్యాది తోపాటు సాక్షులను విచారి ంచగా ప్రాధమిక దర్యాప్తులో వివిద శాఖలకు చెందిన గాజుల మనోజ్ కుమార్ (సస్పెండ్ అయిన సీనియర్ అకౌంటెంట్), ఎస్.శ్రీని వాసులు, (ఇదివరకు కూడేరు మండలం తహశీల్దార్‌గా పనిచేశారు), టి.గురు ప్రసాద్ (ప్రస్తుతం ఉరవకొండ డిప్యూటీ తహశీల్దార్), రాంప్రసాద్ (అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ), త్రినాధ్ (ఇదివరకు అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్), మరి కొం దరు అధికారులు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీకు బదిలీ చేయడం జరుగుతుందని డీఎస్పీ వివరించారు.



ఇద్దరు నిందితులను అరెస్టు చూపుతున్న గుంతకల్లు డీఎస్పీ



మీడియాకు అరెస్టు వివరాలు వెలడిస్తున్న డీఎస్పీ యు.నరసింగప్ప

# ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తి .. రాయదుర్గంలో సంబరాలు

## - మహానేత వైఎస్‌ఆర్‌కు ఘన నివాళులు - ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం రూరల్, నవంబర్ 6 (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాయదుర్గం మండల పరిధిలోని 74 ఉడేగోళం గ్రామంలో వైఎస్‌ఆర్ సర్కిల్‌లో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద ప్రభుత్వ విఫ్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తియిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు మాట్లాడుతూ రా ష్ట్రంలో పేద జివితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పాడి నటువంటి జగనన్న పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్లు పూర్తియిన సందర్భాన్ని పురస్కరించుకుని నాటి పాదయాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి సీయం జగనన్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలనను కొనసాగి స్తుండంతో రాష్ట్ర ప్రజలు అభినందిస్తున్నారన్నారు. మంచి సీయంగా జగనన్న పేరు సంపాదించుకుని జనం గుండె చప్పుడుగా మారారన్నారు. మహానేత దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు లక్ష్యాలు నెరవేరుస్తూ జాతిపిత మహాత్మీగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంస్థాపన కోసం సియం జగనన్న అహరి ్నశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమల వుతున్నటువంటి సం క్షేమ పథకాలు, ప్రజల ందరికి దరి చేరాలన్న మరో ముప్పై సంవత్సరాలు పాటు సియం జగన న్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాబోవు ఎన్నిక ల్లో 175 సీట్లు సాధించేంత వరకు శక్తి వంచన లేకుం డా వైసీపీ సైన్యం పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు విప్ కాపు రామచంద్రారెడ్డి, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహానేత వైఎస్‌ఆర్‌కు ఘన నివాళుర్పిస్తున్న ప్రభుత్వ విప్

# సమగ్రశిక్ష నోటిఫికేషన్‌లో ఆ పోస్టు మాయం...!

## విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయుల

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

సమగ్రశిక్ష నోటిఫికేషన్‌లో ఆ పోస్టు మాయమైంది. దీంతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఆపోస్టును నోటిపికేషన్‌లో చూపించకపోవడం పలు అనుమానాదాలకు దారితీస్తుంది. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఈనెల 1వ తేధీ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు కలిపి ఉమ్మడిగా 14 ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. అయితే తమ జిల్లా నోటిపికేషన్‌ను తామే ఇచ్చుకుం టామని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నతాధికారులకు చెప్పడంతో ఆ ఉమ్మడి నోటిఫికేషన్‌ను అధికారులు ఆదే రోజు రద్దు చేసి ఆ మరుసటి రోజు కేవలం అనంతపురం జిల్లా సమగ్రశిక్షకు సంబంధించిన నాలుగు పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. అయితే శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షకు సంబంధించిన పది ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్‌ను ఇస్తారని ఉపాధ్యాయులు ఆశగా ఎదురుచూడటం జరిగింది. అయితే శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఈనెల 5వ తేదీ నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. అందులో కేవలం 9 పోస్టులు మాత్రమే ఉన్నాయి. తాజాగా ఖాళీ అయిన ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టును మాత్రం నోటిఫికేషన్‌లో చూపించలేదు. పది పోస్టులుంటే 9 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులకు ఉపాధ్యాయులు ప్రశ్నిస్తు న్నారు. ఆ పోస్టును పొర పాటుగా చూపించ లేదా? కావాలనే చూపించ లేదా? అన్నది ఆ నోటిఫికేషన్‌ను జారీ చేసిన అధికారులే చెప్పాల్సి వుంది. ఈ విష యాన్ని పలువురు ఉపాధ్యాయులు ఆర్జేడీ, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అయితే ఈ విష యంపై ఉన్నతాధికారులు స్పందించి నోటిఫికేషన్‌లో చూపించని ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టును కూడా నోటిఫికేషన్‌లో చూపించేలా, ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను నియమ నిబం ధనలు, పాదర్శకంగా జరిగేలా చూడాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్రశిక్ష అధికారికి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు.



ఈనెల 5న తొమ్మిది పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్



ఈనెల 1న 14 పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్

# గడప వద్దకే సంక్షేమం ఘనత సీఎం జగన్‌దే

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులందరికీ గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 16వ డివిజన్‌లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ సుఖేష్‌తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ఆయా కుటుంబాలకు అందిన వివరాలను వారు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ/వార్డు వాలెంటరీ వ్యవస్థను తీసుకొచ్చి మధ్య వర్థుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులను గుర్తించి పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా లబ్దిదారులకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నా రన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతోందని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ ఇంటి వద్దకు వెళ్లినా ఆనందాన్ని లబ్దిదారులు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మిగిలి ఉంటే డివిజన్లలో పరిష్కరించేందుకై ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు ముఖ్యమంత్రి కేటాయిస్తున్నార న్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పరిపాలన కొనసాగి స్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత, ఎంపి రంగయ్య

# రాష్ట్ర ప్రగతికి పూలబాటలు వేస్తున్న ముఖ్యమంత్రి జగన్ - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 6, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రగతి పూలబాటల దిశగా ముందుకు దూసుకుపోతోందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి గజమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం కదిరి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలుబ్రెడ్లు, పండ్లు అందచేసి వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల జీవితాల్లో వెలుగులు చిమ్మేలా విప్లవాత్మక సంస్కరణలు అమలు చేయడానికి తోడ్పడినటువంటి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి 5 ఏండ్లు పూర్తిఅయిందన్నారు. నాడు ఇచ్చిన హామీలను నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ పేద మధ్య తరగతి కుటుంబాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వెలుగులు నింపిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి 4 లక్షల మంది నిరుదో్యగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే తీసుకుపోయి లబ్ధిదారులకు అందచేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యా ర్థుల బంగారు భవిష్య త్తును తీర్చిదిద్దడానికి మనబడి నాడునేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక వసతులతో నిర్మాణాలు చేపట్టి విద్యను అంద చేస్తున్నారన్నారు. కదిరి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డు నిర్మాణం 120 గ్రామాలకు తారురోడ్ల నిర్మాణాలతో పాటు అత్యాధునికమైన వసతులతో ఏరియా ఆసుపత్రి రూపురేఖలు మార్చడానికి ఎల్లవేలలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ పరికి నజీమున్నిసాసాదిక్, వైస్ ఛైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, ఆలయ ఛైర్మెన్ గోపాలక్రిష్ణ, కౌన్సిలర్లు మురళి, ఫయాజ్‌తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలుబ్రెడ్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పిస్తామన్న టిడిపి అధినేత - రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళీ

అనంతపురం అర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న ఓటర్లకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లను కేటాయించాలని ఆదివారం మంగళగిరి రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు సమక్షంలో టీడీపీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడును కలిసి మెమోరాండం అందించారు. ముఖ్యంగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో పుట్టపర్తి అసెంబ్లీ స్థానం హిందూపురం పార్లమెంట్ లేదా అనంతపురం పార్లమెంట్ స్థానాలను వడ్డెర్లకు కేటాయించాలని కోరామని, అందుకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. గుంటూరు జిల్లా నరసరావుపేట ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏదో ఒకటి స్థానం కేటాయించాలని కోరుమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ మాట్లాడు తూ.. గతంలో తెలు గుదేశం పార్టీ అభివృద్ధికి రాష్ట్రంలోని వడ్డెర్లందరూ శాయాశక్తుల కృషి చేశారని టీడీపీ విజయం లో వడ్డెర్ల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజ యానికి రాష్ట్ర వడ్డెర్లను భాగ స్వాములను చేయాలని చంద్ర బాబు సూచించారని తెలిపారు. ఉమ్మడి అనంతపు రం జిల్లాలో 63 మండలాల్లో పర్యటిస్తూ తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు దేశం అధికారంలో ఉన్నప్పుడు వడ్డెర్లకు ఆర్థికంగా రాజకీయంగా సముచి తస్థానం కల్పించారని వడ్డెర కార్పోరేషన్ ద్వారా 132 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అ ర్హులైన వడ్డెర్లకు లక్ష రూపాయలతో సబ్సి డి రుణాలు అందించడం జరిగిదన్నారు. ఆద రణ పథకం ద్వారా పని ముట్లను అందించామన్నారు. క్వారీల్లో పనిచేసే కార్మికులకు ప్రమాద వశాత్తు గాయ పడితే లేదా చనిపోతే చంద్రన్న భీమా పథకం ద్వారా కుటుంబాలను ఆదు కున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో వడ్డెర్లను దారుణంగామోసగించారని ఆరోపించారు. వడ్డెర కార్పోరేషన్‌కి ఒక్క రూపాయి కూడాకేటాయిం చలేదని రుణాలు కూడా అందించలేదని వాపో యారు. చంద్రబాబు నాయు డును కలిసిన వారిలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దలవాయి వెంకట నారాయణ, జిల్లా వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి జెరిపిటి కృష్ణమూర్తి, వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, శ్రీ సత్యసాయి జిల్లా కదిరి తాలూకా అధ్యక్షులు ఉత్తన్న, జిల్లా వడ్డెర సంఘం యువజన అధ్యక్షుడు జెరిపిటి పరశురాం, జిల్లా యువజన కార్యదర్శి పీట్ల రవీంద్ర, గోరంట్లమండల వడ్డెర సంఘం అధ్యక్షులు రవికు మార్, పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరాములు, దేవళ్ల సాంబయ్య తదతర రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నేతలు

# అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన

## - అర్హులందరికి సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు, నవంబర్ 6 ప్రభాతవార్త

అవినీతికి తావులేకుండా పారదర్శక పాలనతో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీలోని కొక్కంటిపల్లి, వడ్డిపల్లి, బావిచెరువుపల్లి, నిలరాతపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ వారి యోగక్షేమాలు అడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకు న్నారు. గ్రామాల్లో సమస్యలు వుంటే వాటిని అక్కడికక్కడే ఆయాశాఖల అధికారులతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు సుదీర్ఘపా దయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు తెలు సుకుని ఆ సమస్యలన్నీ ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తరవాత నెరవేరు స్తున్నారన్నారు. మూడేళ్లలో ప్రతి రైతుకు మధ్యవర్తి లేకుండా వారి ఖాతాల్లో కి 1,72,000 కోట్లు జమ చేశామని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందిచేస్తున్నామని త్వరలో జగనన్న గృహ నిర్మాణాలు జరుగుతాయని ప్రస్తుతం వాటిపై సర్వే నిర్వహించామని మండలాల వారిగా ప్రతి లబ్దిదారునికి జగనన్న గృహం కట్టిస్తామన్నారు. జననేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గొల్లపల్లిలో భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ కన్వీనర్ సూరిరెడ్డి, జెడ్పిటిసి కవితాశంకర్‌రెడ్డి, తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ షేక్‌నసీమా, వ్యవసాయ అధికారి వీరజ్యోత్స్న, సిఐ నిరంజన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శేషురెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ దేవి, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చెన్నప్ప, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, ఒడిసి ఎస్ఐ గోపినాథ్, అమడగూరు ఎఎస్ఐ మద్దిలేటి, సర్పంచులు కొమ్ము సునీత, సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకర, ఆదినారాయణ, లక్ష్మీనరసమ్మ, ఆర్ఐ ఈశ్వరయ్య, ఆర్‌డబ్లు ్యఎస్ ఎఇ అనిల్‌కుమార్, ఎంఇఒ జాన్‌రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి సునియా బేగం, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, సూర్యనా రాయణరెడ్డి, నారాయణ, శ్రీరాములు, లక్ష్మీనరసమ్మ, సీనియర్ నాయకులు బాష, హను మంతరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, ఉత్తప్ప, నాగరాజు, జెసిబి బాబురెడ్డి, రవీంద్రరెడ్డి, మల్లి, ఉపసర ్పంచు నవీన్, కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, పట్టణ కన్వీనర్ సుధాకర్, రాజు, యువజన నాయకులు గోపి, శంకర, మణికంఠ, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# విద్యుత్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై సత్వరమే సమాచారం ఇవ్వండి

## - సదరన్ ఏడిఈ షాజహాన్

కదిరి టౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త : కదిరి పట్టణ, అర్బన్ ప్రాంతాలలో విద్యుత్ ప్రమాదాలు జరిగే చోట్ల ప్రజలు అప్రమత్తమై సత్వరమే తమకు విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని ట్రాన్స్‌కో సదరన్ ఎడిఈ షాజహాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ ప్రస్తుతం గత 3 నెలలుగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలు నీరు నిల్వ ఉన్న చోట, కొండ గుట్ట ప్రాంతాలలో నేలకు ఒరిగిపోయి ఉంటాయన్నారు. ఇందు వల్ల ఇక్కడ విద్యుత్ సరఫరా జరుగుతున్న పరిస్థితుల్లో పెను విద్యుత్ ప్రమాదాలు సంభవించి పశువులతో పాటు ప్రజలు కూడా తీవ్రంగా గాయపడడం లేక మృత్యువాత పడేందుకు అవకాశం ఉందన్నారు. అందువల్ల అలాంటి ప్రమాదాలు జరకుండా అవి నేలకొరిగినచోట తమకు తక్షణమే సమాచారం అందిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వాటిని పునరుద్ధరిస్తామన్నారు. ఎక్కడైనా తీగలు తెగిపోయిన విద్యుత్ స్థంబాలు శిథిలావస్తలో ఉన్నా ప్రస్తుతం వర్షాల కారణంగా ప్రమాదాలు జరుగుతాయని అలాంటి వాటి వివరాలను కూడా తమకు తెలియచేయాలన్నారు. ఇప్పటికే కదిరి పట్టణ, అర్బన్ ప్రాంతాల్లో అందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను చాలాపై వరకు లాగి ఏర్పాటు చేశామన్నారు. అలాగే గుంటలు, కాలువల వద్ద ఉన్న స్థంబాలను కూడా 90 శాతం లైన్లు మార్చడం జరిగిందన్నారు. దీంతో పాటు వీదులలో అమర్చిన ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు ఫీజ్ క్యారియర్‌లను కూడా ఎత్తులో అమర్చి కరెంటు షాకులు కొట్టకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ షాకులు, పిడుగుపాటుకు గురై తెగిన విద్యుత్ వైర్లు స్థంబాలపై సకాలంలో సమాచారం ఇస్తే వారికి ప్రత్యేకంగా అభినందనలు ఏరా ్పటు చేస్తామన్నారు. వినియో గదారులు సక్రమంగా బిల్లులు చెల్లిస్తే వారికి తమ సేవలను కూడా అంతే వేగంగా అందచేసేందుకు సహకరిస్తామని ఎడిఈ షాజహాన్ వెల్లడించారు.



మాట్లాడుతున్న సదరన్ ఎడిఈ షాజహాన్



ప్రమాదాలు జరిగే విద్యుత్ తీగలను ఎత్తుకు మారుస్తున్న విద్యుత్ సిబ్బంది